సమస్యలు పునరావృతం కాకుండా చూడాలి

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రాజునగర్, మహోదయ ఎన్‌క్లేవ్ కాలనీలలో కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతేడాది వర్షాలు వరద కారణంగా కాలనీలు ముంపు ప్రభావానికి గురయ్యాయని, ఈ ఏడాది పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొక్కారావు, నవీన్, అన్వర్ పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 23

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం ..

మియాపూర్, ఫిబ్రవరి 23 : రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేలా కార్యకర్తలంతా కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ నేత సునీతా మహేందర్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని అధిష్టానం అవకాశం కల్పిస్తే ఎంపీగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేశ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి

ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే సమావేశం

మియాపూర్, ఫిబ్రవరి 23 : నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ నేపథ్యంలో వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ట్రాఫిక్ సాఫీగా సాగిపోయేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. వివేకానందనగర్ డివిజన్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ , శుభోదయ కాలనీ, నవోదయ కాలనీలలో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌లు, రంగారావు, కాలనీ వాసులతో ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారపు చర్యలు చూపాలన్నారు. సౌత్ ఇండియా మలుపు వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొంటున్నదని, ఫలితంగా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనాలు వాణిజ్య దుకాణాల ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. నవోదయ, శుభోదయ కాలనీలలో అవసరమైన చోట డివైడర్‌ల నిర్మాణాలను చేపట్టాలని, ట్రాఫిక్ మళ్లింపు పట్ల స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సుఖవంతమైన ప్రయాణ సౌలభ్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, మదన్, తదితరులు పాల్గొన్నారు. శర్మ, మల్లయ్య,రాజిరెడ్డి, ప్రవీణ్, శివశంకర్,

ట్రాఫిక్ అధికారులు, కాలనీవాసులతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం

ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహాశివపూజ

ప్రసూననగర్ కోదండరామాలయంలో శివదీక్షపూజలు చేస్తున్న శివభక్తులు

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి23: ద్వాదశ జ్యోతిర్లింగ మహా శివపూజ వేడుకలు కుత్బుల్లాపూర్ డివిజన్ ముద్దపురం కాలనీ అధ్యక్షుడు బైరు జంగయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ప్రసూననగర్ కోదండరామాలయంలో ఘనంగా జరిగాయి. శివస్వాములు, భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై శివనామస్వరంతో కోటొక్క పుష్పాలంకరణతో దీప, దూప, నైవేద్యాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాముల సమక్షంలో వేద మంత్రోత్సరణాలతో శివస్వాములు ముక్తకంఠంతో భక్తిపాటలతో ఆలయప్రాంగాణం మార్మోగింది. శివభక్తులకు, భక్తజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ స్వామి, నాగేంద్రస్వామి, శేఖర్‌రెడ్డిస్వామి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

కరెంట్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

సమీక్ష సమావేశంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు, సిబ్బంది

బాలానగర్, ఫిబ్రవరి 23 : వేసవికాలంలో ప్రజలకు కరెంట్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని బోయిన్‌పల్లి విద్యుత్ డీఈ భిక్షపతి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని సీబీడీ ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌శాఖ మంత్రి బట్టి విక్రమార్క నిర్వహించిన సమీక్షా సమావేశంలో జరిగిన సారాంశాలను సిబ్బందికి వివరించారు. విద్యుత్ కోతలు లేకుండా సరఫరా అందించేందుకు కృషి చేద్దామని తెలిపారు. విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో కరెంటుకు కొరత లేదు..

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జీడిమెట్ల విద్యుత్ డీఈ వై.నర్సింహారెడ్డి

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి23: వేసవిలో కరెంటు సమస్య లేకుండా నిర్విరామంగా అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని జీడిమెట్ల విద్యుత్ డీఈ వై.నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం జీడిమెట్లలోని తన కార్యాలయంలో ఏడీఈ, ఏఈలతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 79.39 మిలియన్ల యూనిట్‌ల విద్యుత్‌ను సరఫరా చేశామని, ప్రస్తుతం ఫిబ్రవరి వరకే 84.82 మిలియన్ యూనిట్‌ల విద్యుత్‌ను అందించేందుకు ఎలాంటి లోటు లేకుండా సిద్ధంగా ఉంచామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే రూ.1.60 కోట్లతో 20 డీటీఆర్‌లు మరో రెండు అదనంగా రూ.46లక్షలతో 9డీటీఆర్‌లు, 1.40 కోట్లతో 47 కి.మీటర్ల ఎల్‌టీ లైన్, రూ.26లక్షలతో 11 కి.మీటర్ల లైన్ పనులను ఇప్పటికే పూర్తి చేశామని త్వరలోనే వినియోగదారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. వినియోగదారుల కోసం రాత్రి వేళలో సబ్‌స్టేషన్‌లో ఇద్దరు సిబ్బందిని అందుబాటులోకి ఉంచుతామని, కేవలం టెక్నికల్ సమయంలో మాత్రమే కరెంటును నిలిపివేస్తామని ఆతర్వాత పునరుద్ధరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏలాంటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఏడీఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

సీఎస్ఎహెచ్ఈతో సెయింట్ మార్టిన్ ఎంఓయూ

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి23: ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న అధునాతనమైన మార్పులను స్వదేశీ విద్యార్థులకు పరిచయం చేసేందుకు గానూ దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రత్యేక చొరవతో ముందుకెళ్తుంది. దీనిలో భాగంగానే ఆస్ట్రేలియా సిడ్నీ సదరన్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో దూలపల్లి సేయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల మధ్య శనివారం ఒప్పందం కుదుర్చుకున్నారు. సెయింట్ మార్టిన్ గ్రూప్ డైరెక్టర్ ప్రొ.పి.సంతోష్‌కుమార్‌పాత్ర సదరన్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీన్ డా.జాన్ బృందంతో కలిసి ఇరువురి మధ్య ఒప్పంద పత్రాలను అందిపుచ్చుకున్నారు. సెయింట్ మార్టిన్ గ్రూప్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డా.సంతోష్‌కుమార్‌పాత్రను కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ జి.జె.కిసాన్‌యాదవ్, ప్రొఫెసర్లు, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

సిడ్నీ సదరన్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్న దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల గ్రూప్ డైరెక్టర్ డా.సంతోష్ కుమార్‌పాత్ర తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి

అల్లాపూర్,ఫిబ్రవరి23: అల్లాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి సమస్యలులేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పద్మావతినగర్, గాయత్రినగర్, సర్వేనంబర్-18లో ఇంజినీరింగ్, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. స్థానికుల సమస్యలు విన్న కార్పొరేటర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాత పైపులైన్ స్థానంలో కొత్త పైపులైన్ వేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు.

ఫతేనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

బాలానగర్, ఫిబ్రవరి 23 : ఫతేనగర్ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్‌నగర్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి వరదనీటి కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు వర్షాకాలంలో వరదనీరు బస్తీలోకి చేరకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ పవన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

దుండిగల్,ఫిబ్రవరి23: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని అపర్ణ నిర్మాణసంస్థను ఆనుకుని ఉన్న ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు గురువారం రాత్రి సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాల కోసం ఆరా తీయగా ఎటువంటి సమాచారం లభించలేదు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 40-45 ఏండ్ల మధ్యన ఉంటుందని తెలిపారు. బిక్షాటన చేసే వ్యక్తిగా కనిపిస్తున్నాడని, వివరాలు తెలిసిన వారు దుండిగల్ పోలీసులకు తెలియజేయాలన్నారు.

ప్రార్థనలో పాల్గొన్న కార్పొరేటర్

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ముస్లిం గ్రేవ్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రార్థనా మందిరంలో ముస్లింలతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని మసీదు కమిటీ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 23

రైతులపై దాడి హేయమైన చర్య

దుండిగల్,ఫిబ్రవరి23: పంజాబ్ రైతులపై పాశవిక దాడులకు పాల్పడిన హర్యాన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ మండలం సీపీఎం పార్టీ కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్ అన్నారు. హక్కుల సాధనకోసం ఉద్యమిస్తున్న రైతులపై హర్యాన-పంజాబ్ సరిహద్దుల్లో పోలీసులు కాల్పులు జరిపి ఓ యువరైతు మృతికి కారణం కావడంతో శుక్రవారం కుత్బుల్లాపూర్ మండలం సీపీఎం ఆధ్వర్యంలో షాపూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దేవదానం, శ్రీనివాస్, తిమ్మప్ప, వీరేశ్, భాష, నర్సింహులు, సాధులు, మల్లారెడ్డి, కరుణాకర్, సురేశ్, రావుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

యువరైతును హత్య చేయడం బాధాకరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పంజాబ్ బార్డర్‌లో యువరైతు శుభకరణ్‌సింగ్‌ను క్రూరంగా హత్య చేయడం బాధాకరమని సీఐటీయూ మండల కార్యదర్శి కృష్ణ నాయక్ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పంజాబ్‌లో యువరైతు హత్యను నిరసిస్తూ ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, చిరంజీవి, గోపాల్, బాషా, లక్ష్మణ్, రాములు, గణేశ్ తదితరులున్నారు.

ఎంఎల్ ఆర్ఐటీఎంలో జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్

జ్యోతి ప్రజ్వలన చేసి సాంకేతికోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాల డైరెక్టర్ డా.కే.వెంకటేశ్వరరెడ్డి తదితరులు

దుండిగల్,ఫిబ్రవరి23: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్‌లోని మర్రిలక్ష్మన్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఎంఎల్ఆర్ ఐటీఎం), ఫార్మసీ కళాశాలలో 'వెలారస్ 2కే24' పేరిట రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం(టెక్‌ఫెస్ట్) శుక్రవారం ప్రారంభమైంది. ఈ సాంకేతికోత్సవంలో వివిధ రాష్ట్రాలలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభవేడుకలకు ముఖ్యఅతిథులుగా బ్రిగేడియర్ పి.గణేశం, శాంత తౌతం, మర్రిశ్రేయారెడ్డి పాల్గొనగా ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాల డైరెక్టర్ డా.కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.మరళీ ప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్జున్‌మాలిక్‌తో పాటు విద్యార్థులు, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు, అధ్యాపకులకు రక్త, నేత్ర పరీక్షలు నిర్వహించారు.

పెరుగుతున్న ఒత్తిడితో అనేక అనారోగ్య సమస్యలు

మాదాపూర్, ఫిబ్రవరి 23: పెరుగుతున్న ఒత్తిడి కారణంగా శ్వాసకోశ వ్యవస్థతో పాటు చర్మ సంబంధిత వ్యాధులను కూడా ప్రభావితం చేస్తుందని స్కిన్ సాగా డైరెక్టర్ అసీమ్ శర్మ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన డెర్మాకాన్ 2024 సదస్సుకు ముఖ్య అతిథులుగా స్కిన్ సాగా డైరెక్టర్ అసీమ్ శర్మ విచ్చేసి కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్, అడ్వాన్స్డ్ హెయిర్, లేజర్ క్లినిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. కిరణ్, ఓమ్ని హాస్పిటల్స్, ఎఫ్ఏఏడీ ఎండీ, డాక్టర్ విజయ భాస్కర్‌తో కలిసి శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ఒత్తిడితో అనేక అనారోగ్య సమస్యలు వాటిల్లుతున్నాయని, నూతన అధ్యయనంలో ఒత్తిడి కారణంగా తలెత్తే సమస్యలు బహిర్గతమయ్యాయని చెప్పారు. సోరియాసిస్ అనేది చర్మంపై ఎరుపు లేదా తెలుపు రంగుగా మారిన మచ్చలుగా ఏర్పడుతాయని కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్, అడ్వాన్స్డ్ హెయిర్, లేజర్ క్లినిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. కిరణ్ అన్నారు. సోరియాసిస్ లక్షణాలను ముందుగానే పసిగట్టి తగిన చికిత్స చేయించుకోవడం మంచిదని ఎఫ్ఏఏడీ ఎండీ, డాక్టర్ విజయ భాస్కర్ అన్నారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు ఉన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that, the property bearing H.No.6-3- 74/NR, 6-3-74/1/NR & 6-3-74/2, Plot No.4, Survey No.120, admeasuring 104.21 Square Yards (after land acquisition, original 150 Square Yards) land consisting of commercial building thereon, situated at Balanagar Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana State and surrounded by **North:** National High Bombay to Secunderabad Road, **South:** Road thereafter Nala, **EAST:** H.No.6-3-73 (Plot No.5), **WEST:** H.No.6-375 (Plot No.3) originally belongs to Smt.L.Narsu Bai purchased under registered doc.No.1878 of 1979 dated 17-08-1979 registered with SRO Hyderabad West and she was executed a WILL dated 22-05-2016 wherein she mentioned that she is having Two daughters and a son and bequeathed above said property in favour of her son L.Sridhar alias Sridhar Lendalay. The said Smt.L.Narsu Bai was passed away on 26-11-2016. Thereafter, by virtue of above said WILL comes into force, L.Sridhar alias Sridhar Lendalay becomes the absolute owner of above said property and he has been enjoying the same since then and also mutated his name in municipal assessment records.

In this connection any person/s is/are having any kind of objection, interest, right, claim or title in any manner whatsoever in nature with regard to above mentioned property or transaction, they may contact in person along with all relevant papers to the undersigned, within Seven (7) days from the date of this publication, otherwise it is deemed that no one is having any objection or waived their right/claim if any.

Sd/- **TV ARVIND,** Advocate
H.No.10-3-24/5/1, East Marredpally, Secunderabad-500026. **Mobile: 9030842900**

లాస్య నందిత మృతి బాధాకరం..

మియాపూర్, ఫిబ్రవరి 23 :రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందటం అత్యంత బాధాకరమని, ఆమె మరణ వార్త తనను ఎంతో కలిచివేసిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. నందిత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న నందిత అకాల మరణం అత్యంత విచారకరమని, తండ్రి ఆశయాలను కొనసాగించాలనుకున్న ఆమె మృతి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటన్నారు. లాస్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానభూతిని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 23 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాలమరణం బాధాకరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తీవ్రగాయాలతో మరణించటం తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసిందన్నారు. యేడాది క్రితమే కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణించడం.. కొద్ది రోజులకే తన కూతురు లాస్య నందిత చనిపోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని.. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

నివాళి ..

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయాన్ని బీజేపీ జిల్లా అర్బన్ అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆమె మరణం కంటోన్మెంట్ ప్రజలకు తీరని లోటని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 23

బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

కేపీహెచ్‌బీ కాలనీలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వెబ్‌సైట్ ఆవిష్కరణలో సినీ నటులు మానవ కోటేశ్వర్‌రావు ఫిలిం డైరెక్టర్ కల్యాన్‌జి గోగన, మిమిక్రీ ఆర్టిస్ట్ శివప్రసాద్, నటుడు ఆశిష్ గౌంధీ, సంస్థ నిర్వాహకుడు పడిశెట్టి కృష్ణ, మేనేజర్ కనక లామ్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 23 : సమాజంలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సినీ నటుడు మానవ కోటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ మంజీరా ట్రినిటీలో జరిగిన కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వెబ్‌సైట్‌ను సినీ నటుడు మానవ కోటేశ్వర్‌రావు, ఫిలిం డైరెక్టర్ కల్యాన్‌జి గోగన, మిమిక్రీ ఆర్టిస్ట్ శివప్రసాద్, నటుడు ఆశిష్ గౌంధీ, సంస్థ నిర్వాహకుడు పడిశెట్టి కృష్ణ, మేనేజర్ కనక లామ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవడంతో పాటు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చేయూతనందించాలని సంస్థను స్థాపించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సేవలందించే వలంటరీలకు.. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సేవలను కోరుకునే పాఠశాలలకు మధ్యవర్తిగా తమ సంస్థ సేవలందిస్తుందన్నారు. ఇప్పటికే మూడు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను చేపట్టగా మంచి స్పందన వచ్చిందన్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ వసతిని కల్పించి విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించేలా కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్థులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వాలంటరీలుగా పనిచేస్తున్న వారిని అభినందించారు.

ఆకట్టుకున్న సితార కచేరి

కొండాపూర్, ఫిబ్రవరి 23: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ సంగీత (సితార) విద్వాంసులు సంజయ్ అష్టపుత్ర సంగీత కచేరి ఆద్యంతం ఆకట్టుకుంది. ఆర్ట్ గ్యాలరీలో కొనసాగుతున్న న్యూస్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో భాగంగా శుక్రవారం సంగీత కచేరిని నిర్వహించారు. సంగీత రంగంలో అత్యాధునిక టెక్నాలజీలతో ఎన్నో వాయిద్య పరికరాలు మార్కెట్లోకి వచ్చినప్పటికీ పురాతన, శాస్త్రీయ సంగీతానికి గుర్తింపు తగ్గలేదని కళాకారుడు సంజయ్ అన్నారు. సితార వాయిద్యంతో అక్కడికి విచ్చేసిన సందర్శకులు, పలువురు ఆర్టిస్టులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అమిత్ దేశాయ్, గోయెత్ గెంట్రుమ్, లక్ష్మణ్ ఏలే, నగేష్ గౌడ్, మన్విందర్ దేవర్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య..

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి23: చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో బాధపడుతున్న వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలంలోని దేవరాయంజల్ గ్రామానికి చెందిన తాడికొండ శేఖర్(37) ఇటివల ఓ ఇళ్లును అప్పు చేసి కొనుగోలు చేశాడు. కాగా అప్పులు తీర్చలేక నిత్యం మనోవేధనకు గురై శుక్రవారం ఉదయం ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి సోదరుడు శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,ఫిబ్రవరి23: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ వార్డులకు చెందిన ప్రజలు కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శంభీపూర్‌కృష్ణ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి రాజీలేని కృషి చేస్తున్నామన్నారు.

ఓక్రిడ్జ్ విద్యార్థులకు ప్రఖ్యాత యూనివర్సిటీల్లో ఆఫర్లు

ప్రపంచస్థాయి యూనివర్సిటీ ఆఫర్లకు ఎంపికైన విద్యార్థులు సహర్ష్, ఇషా, పార్థు

దుండిగల్,ఫిబ్రవరి23: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బౌరంపేట్(బాచుపల్లి)లోని ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రపంచస్థాయి ప్రఖ్యాత యూనివర్సిటీల్లో చదివేందుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆఫర్లను అందించిన వాటిలో యూనివర్సిటీ ఆ